తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి  వికారాబాద్
మంగళవారం
10 ఫిబ్రవరి 2026
Follow :




# పట్టణ రూపురేఖలు మారుస్తాం

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తాం

- అసెంబ్లీ హామీల అమలుకే అధిక ప్రాధాన్యత
- మున్సిపల్ ఎన్నికల్లో 36 కౌన్సిలర్ అభ్యర్థులు విజయ ఖాయం
- నర్సింగ్ కాలేజీపై విమర్శలు అర్థరహితం
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :** రాబోయే రోజుల్లో పట్టణ రూపురేఖలు మారుస్తామని ఎమ్మెల్యే బోయేని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తాండూరు పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత వారం రోజులుగా తాండూరు పట్టణంలో ఎన్నికల ప్రచార సరళి మనందరికీ తెలిసిందే. ఎన్నికలు అంటేనే పోటీ, ఆ పోటీలో గెలవడానికి అభ్యర్థులు అందరూ ప్రయత్నిస్తారు. ఈ ఎన్నికల ప్రచారంలో మా పార్టీ తరుపున నిలబడ్డ 36 మంది అభ్యర్థులు ఎన్నికల ప్రచారంలో జనాల్లోకి తమదైన శైలిలో దూసుకుపోవడం జరిగిందన్నారు. అందులో ప్రతి వార్డులో మా పార్టీకీ సంబంధించిన అభ్యర్థులను జనాలు పూర్తి స్థాయిలో ఆదరించడం జరిగింది. ఎక్కడికక్కడ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రెండేళ్ళ పాలనలో మా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను జనాలల్లోకి తీసుకెళ్ళడంలో మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు పూర్తి స్థాయిలో పని చేయడం జరిగింది. ఈ ప్రచార శైలిలో పని చేసిన ప్రతి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియజేస్తూ, మీ అందరూ కూడ మరోక్క 48 గంటలు జాగ్రత్తగా పని చేయాలి, ఎందుకంటే ప్రజలందరూ హస్తం గుర్తుపై ఓటేయ్యడానికీ ➤లోపలి పేజీలో

## మంజీరా నాదం కూచిపూడి నాట్యంలో

# మెరిసిన అవార్ సుప్రజ




➤లోపలి పేజీలో

## హైదరాబాద్‌లో భారత్ ఎండీ ఫౌండేషన్ వైద్య శిబిరం విజయవంతం

- డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ పరిశోధనకు కీలక అడుగు
- రక్త నమూనాల సేకరణతో జీవ సూచికల గుర్తింపు
- కుటుంబాల మధ్య ఐక్యత, మార్గదర్శకత్వం
- స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు



➤లోపలి పేజీలో



# మద్యం దుకాణాల మూసివేత

- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల కోసం కీలక ఆదేశాలు
- పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటల నుండి నిషేధం
- కౌంటింగ్ రోజు ఉదయం 6 గంటల నుండి పూర్తి మూసివేత
- ఆమనగల్, ఇబ్రహీంపట్నం, షాద్‌నగర్‌తో పాటు 6 మున్సిపాలిటీల్లో అమలు
- చట్టవిరుద్ధంగా విక్రయిస్తే కఠిన చర్యలు




➤లోపలి పేజీలో



➤లోపలి పేజీలో

## ప్రజా సమస్యల పరిష్కారంలో

# జర్నలిస్టుల పాత్ర కీలకం

- ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి
- ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అభినందనలు

# ఈపీఎస్ పెన్షనర్ల ఆకలికేక ధర్నా

## కనీస పెన్షన్ 9 వేలకు డిమాండ్

- కేంద్ర ప్రభుత్వం వయోవృద్ధులతో చెలగాటం
- 30 ఏళ్లుగా కొనసాగుతున్న ఉద్యమాలకు స్పందన లేదు
- వడ్డీ ఆదాయంలో 25% మాత్రమే పెన్షన్‌కు
- ప్రైవేటీకరణ ఆపాలి, హయ్యర్ పెన్షన్ అమలు చేయాలి

➤లోపలి పేజీలో



## అధికారుల సీజ్ లెక్కచేయని భవననిర్మాదారుడు

### సీజ్ అయినా భవనం చక చకా పనులు నిర్వహిస్తున్న నిర్మాణదారుడు

### చోద్యం చూస్తున్న అధికారులు



**కాప్రా ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :** అక్రమ నిర్మాణం కావడంతో అధికారులు భవనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేస్తే సీజన్ తీసేసి యధాచగా నిర్మాణం పనులు కొనసాగిస్తున్న నిర్మాణదారుడు. కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ చిన్న చర్లపల్లి లోని పాత ఇంటి పై మూడు ఫ్లోర్లు నిర్మాణం చేపట్టడంతో కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు అటి భవనాన్ని సీజ్ చేశారు. కానీ అధికారులు సీజ్ ను బెకారత్ చేస్తూ అటి పై భవనం పై నిర్మాణదారుడు, నిర్మాణం కొనసాగిస్తున్నారు. పేదవాడు చిన్నపాటి నిర్మాణం చేపడితేనే వెంటనే వచ్చి టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తారు. కానీ ఈ భవనం అక్రమ నిర్మాణం అని తెలిసి అధికారులు సీజ్ చేసిన భవనాన్ని సీజన్ తీసివేసి నిర్మాణం చేపడుతున్నాడు అంటే, అధికారుల అందరితోనే నిర్మాణం కొనసాగిస్తున్నారని అధికారులకు లక్షల్లో ముడుపులు దండుకున్నారని స్థానిక ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నంత అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మాట తప్పని.. మడమ తిప్పని.. మహానేత

- పట్టు వీడని విక్రమార్కుడి వలె.. వీర్లపల్లి శంకరుడు
- పచ్చని పల్లెల్లో " ప్రగతి " దారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న పల్లె జనం



**నందిగామ ఫిబ్రవరి 9 (జనంసాక్షి):** ప్రభుత్వాలు మారిన.. పాలకులు మారిన.. ఆ పల్లె ప్రజల తలరాతలు మారలేదు. నూటికో కోటికో ఒక్కరు.. అన్నట్లుగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చి మాట తప్పని మడమ తిప్పని నేతగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చరిత్ర పుటల కెక్కారు. పాత జాతీయ రహదారి ఫరక్ నగర్ నుండి చర్ల అంతిరెడ్డి గూడ, వీర్లపల్లి, మంచన్ పాడు మీదుగా వెంకమ్మగూడ , బండోని గూడ వరకు రూ. సుమారు 26 కోట్లతో బిటి రహదారి నిర్మాణ పనులను పూర్తి చేశారు. ఎన్నో ఏళ్లుగా ఇరుకు మట్టి రోడ్డుపై ఇబ్బందుల గురై రాకపోకలు సాగించిన జనం బిటీ రహదారి నిర్మాణంతో వారి సమస్యలు దూరమయ్యాయి. ఆర్టీసీ బస్సులు రావాలన్నా, రైతులు మార్కెట్ కు కూరగాయలు,ధాన్యం, తరలించాలన్న ఇబ్బందులు తలెత్తవి. నల్లరేగడి భూముల్లో నడవాలంటేనే, వాహనాలు నడపాలంటే దిగబడేవి, నరకం అనుభవించాల్సి వచ్చేది. ప్రజల కష్టాలను పసిగట్టిన ఈ ప్రాంత ముద్దుబిడ్డ శంకరుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మాటలతో కాకుండా చేతులతో రోడ్డు వేసి నిరూపించారు. ఏలనాటికల నెరవేర్చిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారికి మాజీ ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు,చేగూరు సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడ మాజీ సర్పంచి బుయ్యని రజనీత వీరేందర్, సర్పంచులు సి మల్లేష్, కొమ్ము కృష్ణ, బుగ్గ సాలయ్య, మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నేతలు, మాజీ ఎంపీటీసీలు డి కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్, పసుల బుచ్చయ్య,సాములయ్య, గుండాల వేణుగోపాల్, ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్, రైతు నాయకుడు ధరూర్ సతీష్ పటేల్, బుగ్గ శ్రవణ్, బుగ్గ నర్సింలు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## పాల్మకూల్ గ్రామంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** రాజేంద్రనగర్ నియోజకవర్గం, శంషాబాద్ మండలం పాల్మకూల్ గ్రామంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్ తో కలిసి సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఉపాధి హామీ పథకం కింద మంజూరైన రూ.10 లక్షలతో గ్రామ సమాఖ్య భవన నిర్మాణానికి, అలాగే 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా రూ.15 లక్షలతో పల్లె దవాఖాన భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి, మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిర్మాణ పనులు నిర్ణీత గడువులో నాణ్యతతో పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మున్ని, నాయకులు చంద్ర రెడ్డి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**శంకర్ పల్లి, ఫిబ్రవరి 09 (జనంసాక్షి):** పిఆర్‌టియుటిఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక ఎంఆర్‌సి ఆవరణలో సోమవారం సంఘం వ్యవస్థాపకులు కీర్తిశేషులు సామల యాదగిరి జన్మదిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపు కు న్నారు. అనంతరం గతంలో పిఆర్టియు సంఘానికి వివిధ హోదాలలో సేవలను అందించి ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,సత్తయ్య, పాండు, శోభారాణి,నరేందర్ ఆనందం,రాములు, ఎంఆర్సి సిబ్బంది లక్ష్మి, శ్రీహరి లను సన్మానించడం జరిగింది. మండల శాఖ అధ్యక్షుడు మాణిక్యం మాట్లాడుతూ. .సంఘం ఉపాధ్యాయుల సమస్యలను సాధించుటలో ఎల్లవేళలా సంఘం ముందుం టుందని ప్రస్తుతం ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వంచే పోరాడుతూ పెండింగ్ లో ఉన్న బకాయిలను, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భీమా పథకాన్ని పిఆర్ సిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం అయ్యిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి కే బాలరాజ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి.రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్, మండల కార్యవర్గ సభ్యులు జయ రాములు, ఉదయ్ కిరణ్ సింహాచలం,మల్లేశం గాయత్రి, సప్న ప్రియ, నర్సింగ్ రావు, పాల్గొన్నారు.

## నందిగామ రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా సి.యాదగిరి ఏకగ్రీవం

**నందిగామ ఫిబ్రవరి 9 (జనంసాక్షి):** మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో రజక సంగం నూతన కార్యవర్గాన్ని గౌరవ అధ్యక్షులు ఆర్ యాదగిరి, మాజీ అధ్యక్షులు సి బాలరాజ్, ఆధ్వర్యంలో ఆదివారం నూతన కార్యవర్గ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .అధ్యక్షులుగా చిల్కూర్. యాదగిరి ఉపాధ్యక్షులుగాబొర్ర.ఆంజనేయులు నియామకం కాగా ప్రధాన కార్యదర్శిగా సి.రాంబాబు కార్యదర్శిలుగా సి.వీరయ్య, సి.శివాజీ, సి.సిద్దులు, సలహాదారులు సి.రమేష్, సి.యాదయ్య, కోశాధికారి సి.చందు ను ఎన్నుకున్నారు. పాల్గొన్న సభ్యులు. యాదయ్య విశ్వనాథ్ నరసింహ చెన్నయ్య రవి యాదయ్య నాగయ్య వినయ్ లింగం నరసింహ ఇతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం తరపున రజకులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన దగ్గరుండి పరిష్కరిస్తామని అన్నారు.



## పెద్దమ్మతండాలో పార్కు స్థలాలను కాపాడండి

### బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్

**మహేశ్వరం, ఫిబ్రవరి9 (జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని పెద్దమ్మతండా గ్రామ పంచాయతీ పరిధిలోని లే అవుట్లలల్లో ఉన్న పార్కు స్థలాలను కాపాడాలని మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి కి బీజేపీ మండల ఉపాధ్యక్షుడు రూప్ సింగ్ నాయక్ సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ... మహేశ్వరం మండలంలోని పెద్దమ్మతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్172,173, 176, 176అ,176ఆ 196,197,198, 200,219 లలో గ్రీన్ హోమ్ రియల్ ఎస్టేట్ సంస్థ సుమారు 100 ఎకరాలలో జీపీ లే అవుట్ చేశారన్నారు.నిబంధనల ప్రకారం 10 శాతం భూమిని గ్రామ పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాల్సిన భూమిని రిజిస్ట్రేషన్ చేయలేదన్నారు. ప్రభుత్వానికి చెందాల్సిన పార్కు స్థలాలను సంబంధిత అధికారులు కాపాడాలన్నారు.పార్కు స్థలాలను గ్రామ పంచాయతీ కార్యాలయం పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలన్నారు.



## 38 సంవత్సరాల తర్వాత అపూర్వ కలయిక



**యాచారం, ఫిబ్రవరి 9(జనంసాక్షి):** యాచారం మండలం నందివనపర్తి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1987-1988 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవం గా జరిగింది. పూర్వ ఉపాధ్యాయులు హాజరై వారియొక్క పూర్వపు జ్ఞాపకాలను విద్యార్థులతో నెమరువేసుకున్నారు. సభకు తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పూర్వ విద్యార్థులు కూడా హాజరు అయి వారియొక్క పూర్వపు జ్ఞాపకాలు ఒకరితో ఒకరు మాట్లాడుకుని చాలా ఆనందంగా గడిపారు. రాబోవు వజ్రత్సవ సభకు కూడా వారి సహాయ సహకారాలు అందిస్తాము అని అన్నారు.ఈ కార్యక్రమం లో పూర్వపు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజ్ఞాన విహార యాత్రకు వెళ్ళిన జడ్పిహెచ్ఎస్ దండుమైలారం పాఠశాల బృందం



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9(జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ దండుమైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు 10వ తరగతి విద్యార్థులు ఆదివారం నాడు విజ్ఞాన విహార యాత్రకు నాగార్జున సాగర్ కు వెళ్ళడం జరిగింది. ఈ యాత్రలో భాగంగా పాఠశాల బృందం నాగార్జున సాగర్ డ్యాం, నాగార్జున సాగర్ పవర్ హౌస్, బుద్ధవనం మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని నాగార్జున కొండను లాంచిలో వెళ్ళి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్ మాట్లాడుతూ విజ్ఞాన విహార యాత్రలు విద్యార్థులకు ఆనందంతో పాటు, ప్రత్యక్ష అనుభవాలను కలిగించడం మరియు విద్యా పట్ల ఉత్సాహాన్ని నింపుటలో చాల బాగా ఉపయోగపడతాయని అన్నారు. ఈ యాత్రలో రంగారెడ్డి జిల్లా సీఎంఓ వెంకటేష్ , టీచర్ లు శ్రీనివాస్, శ్రీదేవి, రామకృష్ణ, లింగమయ్య, వెంకట రమణ, రామేశ్వరి, పూజారి రమేశ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈపీఎస్ పెన్షనర్ల ఆకలికేక ధర్నా



**కూకట్పల్లి, ఫిబ్రవరి 09 (జనం సాక్షి):** ఈపీఎస్ (ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్) పెన్షనర్లు కనీస పెన్షన్ రూ.9,000 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కూకట్పల్లి పీఎఫ్ కార్యాలయం వద్ద ఆకలికేక ధర్నా నిర్వహించారు. ఈపీఎస్ పెన్షనర్ల అఖిల భారత ఐక్య సంఘటన పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల పెన్షనర్లు, కార్మిక సంఘాలు, ప్రజల మద్దతుతో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టాప్రా) ఆధ్వర్యంలో సోమవారం ఈ ధర్నా కార్యక్రమం జరిగింది.

9వ, 10వ తేదీల్లో జరిగే దేశవ్యాప్త ధర్నాల్లో భాగంగా పెద్ద ఎత్తున పెన్షనర్లు పాల్గొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ధర్నా అనంతరం ర్యాలీగా పీఎఫ్ కార్యాలయానికి వెళ్లి అసిస్టెంట్ కమిషనర్ బాబుల్ వినీత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టాప్రా నాయకులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఈపీఎస్ పెన్షనర్ల పట్ల కనీస మానవతా దృక్పథం కూడా చూపడం లేదని ఆరోపించారు. పెన్షన్ ఫండ్ పై సంపాదిస్తున్న వడ్డీలో 25 శాతం మాత్రమే పెన్షన్‌కు చెల్లిస్తున్నారని, 2024లో సంపాదించిన వడ్డీ సొమ్మును పూర్తిగా పెన్షన్‌గా చెల్లించి ఉంటే ప్రతి పెన్షనర్‌కు రూ.6,226 ఇవ్వడం సాధ్యమయ్యేదని వివరించారు. అయితే కేంద్ర ప్రభుత్వం సగటున రూ.1,600 మాత్రమే ఖర్చు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం ఆదానీ, కార్పొరేట్ల షేర్ల ధరలు పడిపోకుండా నిరోధించడానికి ప్రావిడెంట్ ఫండ్ డబ్బులను ఉపయోగిస్తోందని నాయకులు ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈపీఎస్ పెన్షనర్లకు కరువు భత్యంతో కూడిన రూ.9,000 చెల్లించాలని, అర్హత కలిగిన పెన్షనర్లందరికీ హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షనర్లకు, వారి జీవిత భాగస్వాములకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలి, అంత్యక్రియలకు రూ.5,000 చెల్లించాలి, పెన్షన్ నిధుల ప్రైవేటీకరణను ఆపాలి, పెన్షన్ వ్యతిరేక తీర్మానాలను రద్దు చేయాలి, పెన్షనర్లకు, జీవిత భాగస్వాములకు రైలు, బస్సు ప్రయాణ రాయితీలు కల్పించాలని కోరారు.

30 సంవత్సరాలుగా పెన్షనర్లు చేస్తున్న ఉద్యమాలు, ఆందోళనలకు కేంద్ర ప్రభుత్వం స్పందించకుండా వయోవృద్ధుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టాప్రా అధ్యక్షులు పి. నారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాలగంగాధర్ రావు, నిరంజన్, కూకట్పల్లి కమిటీ ప్రధాన కార్యదర్శి కే. శంకర్ రావు, కార్యదర్శులు కేఎల్ రెడ్డి, సుధాకర్ రావు, మోహన్ రావు, మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్, బాచుపల్లి మండల కమిటీ అధ్యక్షులు జి. వెంకటరాజం, అలీ ఖాన్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీ కమిషనరేట్‌లో మద్యం దుకాణాల మూసివేత




**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 9 (జనం సాక్షి):** మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్లకు జరగనున్న రెండో సాధారణ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్ కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం, 1968లోని సెక్షన్ 20 ప్రకారం కమిషనరేట్ పరిధి లోని నిర్దిష్ట ప్రాంతాల్లో మద్యం విక్రయాలపై పూర్తి నిషేధం విధించారు. నిషేధం అమలులో ఉండే ప్రాంతాలు ఆమన్‌గల్, ఇబ్రహీం పట్నం, షాద్‌నగర్, చేవెళ్ల, శంకర్‌పల్లి మరియు మొయినా బాద్ మున్సిపాలిటీల పరిధిలోని అన్ని కల్లు దుకాణాలు, వైన్ షాపులు, రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు మూసివేయ బడతాయి.

**మూసివేత సమయాలు వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**

పోలింగ్ రోజున: 09.02.2026 సాయంత్రం 5.00 గంటల నుండి 11.02.2026 సాయంత్రం 5.00 గంటల వరకు (పోలింగ్ పూర్తయ్యే వరకు) మద్యం దుకాణాలు పూర్తిగా మూసివేయబడతాయి.

కౌంటింగ్ రోజున: 13.02.2026 ఉదయం 6.00 గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తయి ఫలితాలు వెల్లడయ్యే వరకు నిషేధం కొనసాగుతుంది. ఈ నిబంధనలను అతిక్రమించిన వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు స్పష్టంగా హెచ్చరించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు, ప్రజల సౌకర్యం, న్యాయమైన ఎన్నికల ప్రక్రియను నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఆదేశాలు జారీ చేయబడ్డాయని పేర్కొన్నారు.

# పట్టణ రూపురేఖలు మారుస్తాం

సిద్దంగా ఉన్నారు .ప్రతి ఓటర్ ను పోలింగ్ స్టేషన్ వరకు తీసుకెళ్ళి హస్తం గుర్తుపై ఓటేసెటట్లు చూడాలన్నారు.ప్రజా ఆశీర్వాదంతో 36కు 36 గెలవబోతున్నామని వేల్లడించారు. చైర్మన్ పీఠం కాంగ్రెస్ పార్టీ సొంతం కాబోతుందన్నారు.నేను ఎమ్మెల్యేగా గెల్చిన తర్వాత తాండూర్ పట్టణంను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో మా పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి, ఇంచార్జి మంత్రి సహాయ సహాకరలతో పూర్తి స్థాయిలో ప్రణాళికలు రూపోందించామన్నారు.అందులో భాగంగానే మొదటి రెండు సంవత్సరాలు తాండూర్ అత్యంత సమస్యత్మకమైన సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారించడానికీ ప్రయత్నలు మొదలు పెట్టడం జరిగిందన్నారు.అందులో భాగంగానే మొదటి వరుసలో చిలుక వాగు ప్రక్షాళన, గొల్ల చెరువు డ్రైన్, మల్ రెడ్డిపల్లి సీసీ రోడ్ నిర్మాణం,ముర్షద్ దర్గా నుండి చెన్గెస్ పూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.మున్సిపల్ లో 30 సంవత్సరాల నుండి డంఫింగ్ యార్డ్ సమస్య ఉంటే దాని గురించి ఆలోచన చేసిన నాథుడు లేడని విమర్శించారు.నేను ఎమ్మెల్యే అయిన తర్వాత 30 సంవత్సర నుండి తీయ్యని చేత్త మనం అధికారంలో వచ్చాక పనులు ప్రారంభించి చెత్త తీసేయ్యడం జరుగుతుంది.

పట్టణ జనాభాను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతులపై పూర్తి స్థాయిలో ప్రణాళిలు ఉన్నాయి. వాటిని అమలు చేయాడానికి నాకంటూ ఓ ప్రణాళిక ఉంది.మా పార్టీ తరుపున, ఎమ్మెల్యేగా నాకు పట్టణ అభివృద్ధి పై ప్రణాళికలు అమలు చేయాలంటే నాకంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ గా తోడుగా ఉండాలి. అప్పుడు పూర్తి స్థాయిలో మనం అనుకున్న దానికంటే ఎక్కువ అభివృద్ధి జరుగుతుందన్నారు.గతంలో 5 సంవత్సరాలు ఏం జరిగింది అనేది మీ అందరికి తెలుసు దాని గురించి ప్రస్థావించడం అనవసరమన్నారు.

ప్రజలందరికీ నా విజ్ఞప్తి ఏమిటంటే ఓటేసే ముందూ ఒక్కసారి అభ్యర్థులను చూడండి మా వైపు విద్యవంతులు, సేవచేసే గుణం, పార్టీ కోసం కష్టపడ్డ వాళ్ళుకు టిక్కెట్స్ ఇవ్వడం జరిగింది ప్రక్క పార్టీ అభ్యర్థులను ఒక్కసారి మీరే గమనించాలన్నారు.మరి ముఖ్యంగా బీఆర్ఎస్ బీజేపీ చీకటి ఒప్పదంలో అభ్యర్థులను ఎంపీక చేశారు.తాండూరు పట్టణ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. కేవలం అవగాహన రాహిత్యంతో రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పట్టణ అభివృద్ధికి అడ్డుపడకుండా నిర్మాణాత్మక సూచనలు చేయాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు దారాసింగ్, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి కృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మంజీరా నాదం కూచిపూడి నాట్యంలో మెరిసిన అవార్ సుప్రజ




**హైద్రాబాద్, ఫిబ్రవరి9(జనంసాక్షి) :** ఆదివారం చిక్కడపల్లిలోని త్యాగరాజ గాన సభ కళాక్షేత్రంలో 23వ వార్షిక దినోత్సవం సందర్భంగా మంజీరా నాదం కూచిపూడి నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దైవజ్ఞ శర్మ, సుచిర్ ఇండియా సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కిరోన్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నరసింహా రెడ్డి తదితర ప్రముఖులు హాజరై కూచిపూడి నృత్య ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. అనంతరం నాట్య గురువు, ప్రముఖ నాట్య కళాకారిణి రమాదేవి ఆధ్వర్యంలో 153 మంది కూచిపూడి నాట్య కళాకారులతో నిర్వహించిన సమూహ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో అబిడ్స్ స్లేట్ స్కూల్‌లో 6వ తరగతి విద్యనభ్యసిస్తున్న అవార్ సుప్రజ తన ప్రతిభతో ప్రత్యేక గుర్తింపు పొందింది. ఉత్తమ నృత్య ప్రదర్శనకు గాను అవార్ సుప్రజను కళాకారులు అభినందించగా, లయన్స్ అంతర్జాతీయ సాంస్కృతిక జిల్లా చైర్మన్ పి.ఎల్. కృష్ణ ఆమెకు బహుమతి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ పరిశోధనకు కీలక అడుగు

- హైదరాబాద్‌లో భారత్ ఎండీ ఫౌండేషన్ వైద్య శిబిరం విజయవంతం
- రక్త నమూనాల సేకరణతో జీవ సూచికల గుర్తింపు
- కుటుంబాల మధ్య ఐక్యత, మార్గదర్శకత్వం
- స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు



**కాప్రా, ఫిబ్రవరి 09 (జనం సాక్షి):**

డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీపై పరిశోధనను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో భారత్ ఎండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని కాప్రాలో వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. మైసూరు జెఎస్ఎస్ ఆసుపత్రి, జెఎస్ఎస్ మెడికల్ కాలేజ్, జెఎస్ఎస్ ఉన్నత విద్యా పరిశోధనా అకాడమీ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఐవీణతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.


పరిశోధన భాగంగా రక్త నమూనాలు సేకరించి, డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీకి సంబంధించిన జీవ సూచికల (బయోమార్కర్స్) గుర్తింపు ప్రాజెక్ట్‌కు ఉపయోగించారు. జెఎస్ఎస్ బృందం ఈ నమూనాలను పరిశీలిస్తూ వ్యాధి అవగాహన పెంపొందించడం, నిర్వహణలో మెరుగైన విధానాలు అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తోంది. వైద్య పరిశోధనతో పాటు ఈ శిబిరం కుటుంబాలకు పరస్పరం కలుసుకునే, అనుభవాలను పంచుకునే వేదికగా నిలిచింది. అనుభవజ్ఞులైన తల్లిదండ్రులు కొత్తగా ఈ సమస్యను ఎదుర్కొంటున్న తల్లిదండ్రులకు మార్గనిర్దేశం చేసి, ధైర్యం నింపారు. దీంతో ఐవీణతో బాధపడుతున్న కుటుంబాల మధ్య ఐక్యత, పరస్పర సహకారం మరింత బలపడింది.

ఈ కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించిన రోగులు, తల్లిదండ్రులకు భారత్ ఎండీ ఫౌండేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. తమ కార్యక్రమాలకు అసలైన బలం తాము నిర్మిస్తున్న సమాజమేనని సంస్థ పేర్కొంది. శిబిరం విజయవంతానికి అంకితభావంతో పనిచేసిన స్వచ్ఛంద సేవకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

డ్యూచెన్ మస్క్యులర్ డిస్ట్రోఫీ జీవ సూచికల పరిశోధనను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా, కుటుంబాలు ఒకరికొకరు బలం చేకూర్చుకునే వేదికగా ఈ వైద్య శిబిరం నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సువేత, రితికా చోర్డియా, తన్మయి, చరణ్, సాయి అనురాగ్, సుప్రజ నమాల, రమేష్ యాదవ్, ఆశ్రిత గంటి, మహేశ్రీ అయ్యగారి, సహితి వడ్లమాని, ప్రణతి కర్ర, పల్లవి నాగలక్ష్మి ఆలూరి, నవ్య ఈగా, వెంకట్ రెడ్డి, నదీర్ అమాన్, మహేష్ ఈగా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసింది

- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా
- సాయంత్రం 5 గంటలతో ప్రచార నిషేధం అమలు
- సైలెన్స్ పీరియడ్‌లో ఏ రకమైన ప్రచారం నిషేధం
- సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా కూడా ప్రచారం ఆపండి
- పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు..ఉల్లంఘనలకు కఠిన చర్యలు




**పరిగి, జనవరి 09 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలకు జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రచారం నేటి సాయంత్రం 5.00 గంటలతో ముగుస్తుందని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచార కాలం ముగిసిన తర్వాత సైలెన్స్ పీరియడ్ అమలులోకి వస్తుందని ఆమె తెలిపారు. సైలెన్స్ పీరియడ్ సమయంలో బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఇంటింటి ప్రచారం, మైక్‌లు, లౌడ్ స్పీకర్లు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు లేదా ఏ రకమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపులు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా అభ్యర్థులకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా ఏవిధమైన సందేశాలు పంపడం కూడా నిషేధమని ఆమె పేర్కొన్నారు. ఈ అంశంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోలింగ్ రోజు ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, నిర్భయ వాతావరణంలో జరిగేలా జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టిందని ఎస్పీ తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్స్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు, అక్రమ మద్యం రవాణా, నగదు పంపిణీ, బెదిరింపులు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా స్పష్టం చేశారు. జిల్లా ప్రజలకు సూచనలు చేస్తూ ఎన్నికల నిబంధనలను గౌరవించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని ఆమె కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**ఉప్పల్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పారేల్లి సాగర్. ఉపాధ్యక్షులు ఏవి శ్రీధర్ రావు, కూకుట్ల నరోత్తం రెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ దాస రాజు మరియు సీనియర్ జర్నలిస్టులు దొంతుల వెంకటరామిరెడ్డి, కొలనుపాక చంద్రమౌళి,పల్లా మహేందర్ రెడ్డి, కోడికంటి శ్రీనివాస్, ఎస్. ముత్యంరెడ్డి, ఓ.రమేష్, రాజులను ఆయన అభినందించారు. ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. పాత్రికేయులకు తాను ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీకి తనవంతు సహాయక సహకారాలు ఉంటాయని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

## చౌదరిగూడ ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వ ఫర్నిచర్ పంపిణి

### ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఈ ప్రాథమిక పాఠశాల



**జిల్లేడు చౌదరిగూడ (జనంసాక్షి) :** జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలకు ప్రభుత్వం ఫర్నిచర్ పంపిణి చేసింది లెర్నింగ్ మెటీరియల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడపాటి శ్వేత చంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలా మోహన్ నాయక్, ఎంఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, జెడ్పిహెచ్ఎస్ ఇన్చార్జి నరేందర్, ఉపాధ్యాయుల బృందం శివలింగమ్మ, మహేష్, చందర్ నాయక్మా, లతి, హరిత, కవిత, ముబీనా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాండూర్ లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేయాలి

### లయన్స్ క్లబ్ సేవలకు అవార్డు రావడం అభినందనీయం



**తాండూరు ఫిబ్రవరి 9(జనంసాక్షి) :** లయన్స్ క్లబ్ సేవలకు 14 అవార్డు రావడం అభినందనీయమని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ .మహేంద్ర కుమార్ పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తాండూరు జోన్-2 రీజియన్ -2 డిస్ట్రిక్ట్ -320ఖ ,51 వ చార్టర్ నైట్ మరియు గవర్నర్ అఫిషియల్ విసిట్ సందర్భంగా సోమవారం పట్టణంలో ని సల్లా గార్డెన్ లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. జీ మహేంద్ర కుమార్ రెడ్డి,మరియు రీజియన్ చైర్మన్ లయన్ మనోహర్ రెడ్డి ,జోన్ చైర్మన్ లయన్ రాజు భయంకర్ , డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ లయన్ తాళ్ళ అంజయ్య, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ రమేష్ చంద్ర పండిట్ పాల్గొనడం జరిగింది,ఇటీవల షాద్ నగర్ లో జరిగిన రీజియన్ మీటింగ్ లో తాండూరు లయన్స్ క్లబ్ కు 14 అవార్డ్స్ రావడం పట్ల అభినందించారు.ఈ కార్యక్రమం లో పెద్దేముల్ మండలం, కందనెల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ కి అల్మారా గవర్నర్ చేతుల మీద హెడ్మాస్టర్ శెట్టి శివ కుమార్, పిడి రాధాకృష్ణ కు అందజేశారు.స్పాన్సర్ లయన్ శరణ్ బసప్ప,లయన్ గౌరీ శంకర్. తాండూరు లయన్స్ క్లబ్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దుద్యాల ఇన్చార్జి ఎంఈవోగా జి.శంకర్ బాధ్యతలు



**బొంరాస్ పేట, దుద్యాల పిబ్రవరి 9 (జనం సాక్షి):** దుద్యాల మండల ఇన్చార్జి ఎంఈవోగా హాకింపేట పాఠశాలలో జిహెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న జి.శంకర్ నియమించారు. ఈ మేరకు సోమవారం పదవి విరమణ పొందిన ఎంఈవో విజయరామారావు నుండి బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహాయ,సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు.అనంతరం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్,పిఆర్టియు మండల అధ్యక్షుడు నరేందర్,వెంకటయ్య,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు నర్సింలు,రాములు,టిఎస్టియు జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్,మండల అధ్యక్షుడు ఆంజనేయులు, తపస్ మండల అధ్యక్షుడు శంకరప్ప,తేజస్విని తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారం మరువలేనిది

**పరిగి జనవరి 9 జనం సాక్షి :**
పరిగి నియోజకవర్గ దోమ మండల పరిధి లోని మల్లేపల్లి తండ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల విద్యా-క్రీడా ప్రోత్సాహార్థం ఒక విశేషమైన దాతృత్వ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు క్రీడల దుస్తులు, తెల్ల యూనిఫాం మరియు పాదరక్షలను పంపిణీ చేశారు. గ్రామస్తుల సహకారంతో విద్యార్థులందరికీ క్రీడల దుస్తులు అందించబడగా, మంగమ్మ మేడం ఉదారతతో తెల్ల యూనిఫాంలను స్పాన్సర్ చేయడం జరిగింది. అలాగే ప్రశాంత్ సార్ విద్యార్థుల కోసం పాదరక్షలను స్పాన్సర్ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

ఈ కార్యక్రమానికి మల్లేపల్లి గ్రామ సర్పంచ్ సుగుణమ్మశ్రీనివాస్,ఉప సర్పంచ్ సునీతశ్రీనివాస్ ఏఏపీసీ చైర్మన్లు మమత, బుగ్గమ్మమల్లయ్య, మండల విద్యాధికారి (ఎంఈఓ) వెంకట్ సార్, దాదాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం అమర్నాథ్ సర్,ప్రాశుఖ మండల అధ్యక్షులు కేశవులు సర్, సీఆర్‌పీ రఘు సింగ్, అంగన్వాడి మేడం బుజ్జమ్మ, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు.

## జెనెటిక్స్ విభాగంలో ఎక్స్ప్లోరింగ్ డ్రోసోఫిల్లా అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు

**సికింద్రాబాద్(జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ జెనెటిక్స్ ఆధ్వర్యంలో ఎక్స్ప్లోరింగ్ డ్రోసోఫిలా ఏ వర్క్ షాప్ ఆన్ మోడల్ ఆర్గనిజం అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్ షాప్ ను నిర్వహించారు. వర్క్ షాప్ కు ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రోసో ఫిలా వల్ల మానవ శరీరంలో వచ్చే రోగాలు దానికి చేసే చికిత్స పద్ధతుల గురించి ప్రధానంగా ఈ వర్క్ షాప్‌ను నిర్వహించడం జరిగిందన్నారు. దేశంలో దీనిపైన పరిశోధకులు పరిశోధనలు చేసే లాబరేటరీలు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఈ పరిశోధనలు చేయడానికి అవసరమైన లాబరేటరీలు ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను ఉస్మానియా యూనివర్సిటీ అందిస్తుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు నూతన పరిశోధనల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీలో కాన్ఫరెన్స్ లు, సెమినార్లతో ఒక పండగ వాతావరణం నెలకొందని అన్నారు. ఐఐటి హైదరాబాద్ నుండి డాక్టర్.సందీపన్ రాయి, సీసీఎంబి ధనుంజయ్ చతుర్వేది కీ నోట్ స్పీకర్‌లు పవర్ ప్రజెంటేషన్‌తో విద్యార్థులకు డ్రోసో ఫీల పై మొదటిరోజు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్, హెచ్ ఓడి సురేఖ రాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ నాయక్, డైరెక్టర్ రామకృష్ణ, ప్రో. ఏ రోజా రాణి, డా. ఏ సంధ్య, డా. ప్రశాంత్, డా. విజయ్, డా. సుమన్ లతలు పాల్గొన్నారు.



## తపస్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### ఇన్చార్జి ఎంఈవో శంకర్‌కు ఘన సన్మానం

**బొంరాస్ పేట,దుద్యాల, ఫిబ్రవరి 9 (జనం సాక్షి):** దుద్యాల మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణంలో తపస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఇన్చార్జి ఎంఈవో జి.శంకర్ ఆవిష్కరించారు.తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన ఎంఈవోను ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం తపస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కొత్తగాడి అంజిరెడ్డి,జిల్లా అధ్యక్షుడు కూర సంగమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో భాగంగా పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు బాకారం మల్లయ్య,బొంరాస్ పేట మండలాధ్యక్షుడు బాకారం చంద్రశేఖర్,దుద్యాల మండల ప్రధాన కార్యదర్శి తేజస్విని,శ్రీనివాసు,దిలీప్, అశోక్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మానసిక ప్రవర్తన, తల్లిదండ్రుల పెంపక నైపుణ్యాలపై ప్రత్యేక సర్వే

## అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు

**హయత్ నగర్, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) :** హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మానసికశాస్త్ర, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పీజీ కళాశాల మహిళా మానసికశాస్త్ర విభాగంతో కలిసి విద్యార్థుల మానసిక ప్రవర్తన లపై సమగ్ర సర్వే నిర్వహించబడిందని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన సర్వేకు కొనసాగింపుగా ఈసారి మరింత విస్తృతంగా విద్యార్థుల మానసిక ఆరోగ్యం, ఆత్మగౌరవం, ఒంటరితనం, భావోద్వేగ నియంత్రణ అంశాలతో పాటు ప్రత్యేకంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ హయత్‌నగర్ లో పనిచేస్తున్న ఉద్యోగుల తల్లిదండ్రుల పెంపక నైపుణ్యాలు పై కూడా అధ్యయనం చేయడం విశేషం. ఈ సర్వేకు వెల్‌బీయింగ్ స్కేల్, యూసీఎల్ఏ లోన్లీనెస్ స్కేల్, రోసెన్‌బర్గ్ సెల్ఫ్ ఎస్టీమ్ స్కేల్, బస్--పెర్రీ అగ్రెషన్ స్కేల్ వంటి ప్రామాణిక ప్రశ్నావళులు ఉపయోగించబడ్డాయి. ఎన్ సి సి క్యాడెట్లు,



విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు సర్వేను పర్యవేక్షించగా, అధ్యాపకులు డాక్టర్ ఎస్. గంగాధర్, డాక్టర్ పి. నాగేంద్ర, కె. జ్యోతి పాల్గొని, మార్గనిర్దేశనం చేశారు. ఈ సర్వే ఫలితాలు విశ్లేషించి, విద్యార్థుల మానసికాభివృద్ధికి, తల్లిదండ్రుల అవగాహన కార్యక్రమాలకు ఉపయోగపడేలా ఏప్రిల్ నెలలో ప్రకటించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

### ఉప్పల్‌లో కురుమ, ముదిరాజ్ సంఘాల భవనాలకు

# కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శ్రీకారం





**ఉప్పల్ ఫిబ్రవరి 09 ( జనం సాక్షి ):** సమాజాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పూర్తి కట్టుబాటు ఉప్పల్ డివిజన్ పరిధిలోని భరత్‌నగర్‌లో కురుమ సంఘం అదనపు భవన ప్రారంభోత్సవం, ముదిరాజ్ సంఘం అదనపు భవనానికి శంకుస్థా పన కార్యక్రమాలను ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. భరత్‌నగర్‌లో కురుమ సంఘం అదనపు భవనాన్ని రూ.30 లక్షల వ్యయంతో నిర్మించగా, ముదిరాజ్ సంఘం అదనపు భవనాన్ని రూ.62 లక్షలతో నిర్మించనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కురుమలు, ముదిరాజులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మాత్రమే కాకుండా అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని ఆకాంక్షించారు. ఈ రెండు సమాజాల అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.కురుమ, ముదిరాజ్ సంఘాల అభివృద్ధికి అవసరమైన ఏ పనికైనా తనవంతు సహకారం అందించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు పెద్దపీట వేస్తూ, వారి సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ, రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ, ముఖ్య సలహాదారులు గొరిగే రమేష్ కురుమ, జన్ని రఘు కురుమ, గొరిగే ఐలయ్య కురుమ, జోన్ కార్యదర్శి కోంద్ర హనుమంతు కురుమ, జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమతో పాటు పలువురు సంఘ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొన్నారు. అలాగే ఉప్పల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈగ అంజయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు మంద చంద్రశేఖర్ ముదిరాజ్, జనరల్ సెక్రెటరీ తలారి వినయ్ కుమార్ ముదిరాజ్, ట్రెజరర్ ఈగ శేఖర్ ముదిరాజ్, రంగుల సెక్రెటరీ ఈగ బాబు ముదిరాజ్, జాయింట్ సెక్రెటరీ తీగ దయాకర్ ముదిరాజ్, సాంస్కృతిక కార్యదర్శి కావాలి రాము ముదిరాజ్‌తో పాటు కమిటీ సభ్యులు, సలహాదారులు, పెద్ద సంఖ్యలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాలు ఉప్పల్ డివిజన్‌లో సామాజిక ఐక్యతకు, బీసీ వర్గాల అభివృద్ధికి మరింత ఊతమిచ్చాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రజకులు అన్ని రంగాల్లో ముందుండాలి: హక్కుల కోసం పోరాడాలి

- చిల్కూర్ యాదగిరి అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక
- నూతన కార్యవర్గం ఏర్పాటు
- సంఘం ఐక్యతతో హక్కుల సాధనకు కట్టుబడతాం
- రజకుల సమస్యలకు దగ్గరుండి పరిష్కారం
- మండల స్థాయిలో బలమైన కార్యకలాపాలు



**నందిగామ, ఫిబ్రవరి 09 (జనం సాక్షి):** రజక సంఘం అన్ని రంగాల్లో ముందుండాలని, రజకులకు రావాల్సిన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని నందిగామ మండల రజక సంఘం నూతన అధ్యక్షులు చిల్కూర్ యాదగిరి, ఉపాధ్యక్షులు బొర్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సి. రాంబాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన నందిగామ గ్రామంలో ఆదివారం గౌరవ అధ్యక్షులు ఆర్. యాదగిరి, మాజీ అధ్యక్షులు సి. బాలరాజ్ ఆధ్వర్యంలో జరిగిన సభలో రజక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా చిల్కూర్ యాదగిరి, ఉపాధ్యక్షుడిగా బొర్ర ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సి. రాంబాబు, కార్యదర్శులుగా సి. వీరయ్య, సి. శివాజీ, సి. సిద్దులు, సలహాదారులుగా సి. రమేష్, సి. యాదయ్య, కోశాధికారిగా సి. చందు నియమితులయ్యారు. ఈ సభలో యాదయ్య, విశ్వనాథ్, నరసింహ, చెన్నయ్య, రవి యాదయ్య, నాగయ్య, వినయ్, లింగం, నరసింహ తదితర సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రజక సంఘం ఐక్యతతో పనిచేస్తూ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుండాలని, సమాజంలో రజకులకు దక్కాల్సిన హక్కులు, గౌరవం, అవకాశాల కోసం నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు. రజకులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా దగ్గరుండి వాటిని పరిష్కరిస్తామని, మండల స్థాయిలో సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేస్తామని హామీ ఇచ్చారు. సంఘం సభ్యులందరూ ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం రజకులలో ఐక్యత, సమైక్యతను మరింత బలపరిచే అంశంగా నిలిచింది. రాబోయే రోజుల్లో రజక సంఘం ద్వారా వివిధ సామాజిక, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కార్యవర్గ సభ్యులు నిర్ణయించారు.



# ఓటు హక్కుతో చరిత్ర మార్చవచ్చు

## సామాజికవేత్త కట్టే శ్రీకాంత్ యాదవ్

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9 ( జనం సాక్షి) :** ఓటు హక్కుతో చరిత్ర మార్చవచ్చునని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్,ప్రముఖ సామాజిక వేత్త,సంఘ సేవకులు కట్టే శ్రీకాంత్ యాదవ్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గిరినగర్ డివిజన్ పరిధి గిరినగర్ లోని పాఠశాల ఆవరణలో శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఓటు హక్కు ఎంతో కీలకమైందని 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు తప్పక ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు ఎటువంటి తప్పులున్నా సరి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఏ.శ్రీనివాస్ ముదిరాజ్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్.శివకుమార్, సేవాదళ్ అధ్యక్షులు అబ్దుల్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ సర్వీస్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన



**మర్పల్లి ఫిబ్రవరి 9 (జనంసాక్షి) :** ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని లీడ్ బ్యాంకు మేనేజర్ యాదయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత పై ర్యాలీ నిర్వహించి బ్యాంకు ఆవరణలో డ్వాక్రా సంఘాల సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ మోసాలపై గ్రామీణ ప్రాంత ప్రజలు అవగాహనను పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నానాటికి పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ ని తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీఎం సమ్మయ్య, బ్యాక్ మేనేజర్ రమేష్, బాబు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# సాయి సిద్ధార్థ కాలనీలో నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 09 (జనం సాక్షి) :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సాయి సిద్ధార్థ కాలనీలో సుమారు 26.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా హయత్ నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజ్, వరద నీటి కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని వారు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి శాశ్వత పరిష్కారాలు అందించే దిశగా తమ పాలన కొనసాగుతోందని అన్నారు. సాయి సిద్ధార్థ కాలనీలో చాలా కాలంగా ఎదురవుతున్న రోడ్ల సమస్యను పరిష్కరించేందుకు ఈ సీసీ రోడ్ల పనులు మంజూరు చేయడం జరిగిందని, పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు వారు సూచించారు. భవిష్యత్తులో డివిజన్‌లోని అన్ని కాలనీల అభివృద్ధికి తనవంతు కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గణేష్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు,వెంకటేష్, నాగరాజ్, లింగయ్య, నరసింహ, రవి, వెంకట చారి, శ్రీనివాస్ రెడ్డి, ధర్మారావు, బిజెపి నాయకులు నరసింహ, ఎర్ర శ్రీకాంత్ కురుమ, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.